మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# ఏకగ్రీవం..!

- ఊహాగానాలకు తెరదించుతూ కొలువుదీరిన మహబూబ్‌నగర్ కార్పొరేషన్
- తొలి మేయర్ జి.మమత డిప్యూటీ మేయర్‌గా మారేపల్లి సురేందర్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి మొదటి నుంచి రాజకీయంగా పలు రకాల చర్చలకు ఊహాగానాలకు దారితీసింది. తీరా ఎన్నికలు ముగిసాక ఫలితాలు కూడా వచ్చాక మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నికలకు సంబంధించి రాజకీయ నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మైనార్టీలకు కేటాయిస్తారు అంటూ కొంతమంది, సీనియర్లకు కేటాయిస్తారు అంటూ మరి కొంతమంది, తమకు పైన పలుకుబడి ఉందంటూ మరికొందరు ఇలా ఏవేవో ఊహాగానాలకు తెర లేపారు. ఇదిలా ఉండగా మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నికకు సంబంధించి పూర్తి నిర్ణయం అధిష్టానం మేరకే ఉంటుందని, స్థానికంగా ఎవరు చర్చించవద్దని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మీడియా వేదికగా తెలిపారు. తదనంతరం కూడా ఎవరికి వారే యమునా తీరే అన్న రీతిలో ఎవరి ప్రయత్నాలు వారు చేసినట్లు సమాచారం. కొందరు అధిష్టానం మాటలు లెక్కచేయకుండా తమ వ్యక్తిగత ఇమేజ్ కోసం పార్టీ లైన్ దాటి వ్యవహరించినట్లు తెలిసింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం పార్టీలో సీనియర్ గా కొనసాగిన కొందరు ఓటమిని -మిగతా4లో..

పార్టీలు మున్సిపాలిటీలు కైవసం చేసుకున్న స్థానాలు

| | |
|---|---|
| కాంగ్రెస్ | 15 |
| బీఆర్ఎస్ | 2 |
| బీజేపీ | 01 |
| ఏఐఎంఫ్‌బీ | 01 |



మహబూబ్‌నగర్ కార్పొరేషన్

# హస్తం హవా



దేవరకద్ర



భూత్పూర్



నారాయణపేట



నాగర్‌కర్నూల్



కల్వకుర్తి



కొల్లాపూర్



వనపర్తి



| క్రమ సం | కార్పొరేషన్ | మేయర్ | డిప్యూటీ మేయర్ | పార్టీ |
|---|---|---|---|---|
| 1 | మహబూబ్‌నగర్ | జి.మమత | మారేపల్లి సురేందర్‌రెడ్డి | కాంగ్రెస్ |
| | మున్సిపాలిటీ | చైర్మన్ | వైస్‌చైర్మన్ | పార్టీ |
| 2 | దేవరకద్ర | దమయంతి | యుగంధర్‌రెడ్డి | కాంగ్రెస్ |
| 3 | భూత్పూర్ | ఎం బాలకోటి | లిక్క సూర్యకళ | కాంగ్రెస్ |
| 4 | వనపర్తి | ఎం మాధవి | జి మధుసూదన్‌గౌడ్ | కాంగ్రెస్ |
| 5 | కొత్తకోట | పి అరుణ | పి పల్లవి | కాంగ్రెస్ |
| 6 | పెబ్బేరు | శ్రీనివాస్‌గౌడ్ | సుమిత్రపరమయ్య | కాంగ్రెస్ |
| 7 | అమరచింత | సువర్ణరవి | రాధాఅరుణ్‌కుమార్ | కాంగ్రెస్ |
| 8 | ఆత్మకూరు | జి నాగమణి | శ్రీనివాసులు | కాంగ్రెస్ |
| 9 | గద్వాల | జయలక్ష్మి | గంజిపేట శంకర్ | కాంగ్రెస్ |
| 10 | అయిజ | సీఎం సురేశ్ | మాలనరసింహుడు | బీఆర్ఎస్ |
| 11 | అలంపూర్ | పి జయరాములు | విక్రమ్ | బీఆర్ఎస్ |
| 12 | వడ్డేపల్లి | మంజుల | శరంద | ఏఐఎంఫ్‌బీ |
| 13 | నాగర్ కర్నూల్ | తీగల సునేంద్ర | బాదం రమేశ్ | కాంగ్రెస్ |
| 14 | కొల్లాపూర్ | రెడ్డిజ్యోతి | షేక్ రహీం పాషా | కాంగ్రెస్ |
| 15 | కల్వకుర్తి | రత్నమాల ఆనంద్ | షాన్వాజ్‌ఖాన్ | కాంగ్రెస్ |
| 16 | నారాయణపేట | శ్వేతాయాదవ్ | మంజులరాఘవేందర్‌రెడ్డి | బీజేపీ |
| 17 | మక్తల్ | వాకిటి మానస | శైవిరెడ్డి | కాంగ్రెస్ |
| 18 | కోస్గి | ఎన్ నరేంద్ర | చింతల సరిత | కాంగ్రెస్ |
| 19 | మద్దూరు | డి.సరస్వతి | భాగ్యశ్రీరెడ్డి | కాంగ్రెస్ |



కోస్గి



మద్దూరు



మక్తల్



అయిజ



వడ్డేపల్లి

## ఉమ్మడి పాలమూరులో 15 మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ కైవసం

### బిఆర్ఎస్ రెండు, బిజెపి ఖాతాలో ఒకటి

### కొలువుదీరిన చైర్మన్, వైస్ చైర్మన్లు , కాంగ్రెస్ పార్టీలో నయా జోష్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల్లోను హస్తం హవా కొనసాగింది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ప్రస్తుతం 18 మున్సిపాలిటీలు మహబూబ్నగర్ కార్పొరేషన్ గా ఏర్పాటు కాగా కాంగ్రెస్ పార్టీ 15 మున్సిపాలిటీలో చైర్మన్ పీఠాలను దక్కించుకున్నది. దీంతో పాటు నూతన కార్పొరేషన్ ఏర్పాటు అయిన మహబూబ్‌నగర్ మేయర్ పీఠాన్ని సైతం హస్తం పార్టీ తన ఖాతాలో వేసుకున్నది. బి ఆర్ ఎస్ రెండు మున్సిపాలిటీలను కైవసం చేసుకోగా బిజెపి నారాయణపేట మున్సిపాలిటీతో సరిపెట్టుకున్నది. తొలిసారిగా ఏఐఎఫ్‌బి పార్టీ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీ ని దక్కించుకున్నది. అయిజ, అలంపూర్ మున్సిపాలిటీలో కారు జోరుమీదున్నది. 9 మున్సిపాలిటీలో బిసి రిజర్వ్ చేయగా, భూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ స్థానానికి ఎస్టీ రిజర్వ్ చేశారు. మొత్తం మున్సిపాలిటీలో తొమ్మిది స్థానాలను మహిళలకు రిజర్వుడ్ చేయడం విశేషంగా చెప్పవచ్చు. దీంతో సగం అనగా 50 శాతం రిజర్వేషన్లు మహిళలకు కేటాయించినట్లు రిజర్వేషన్ లెక్కల ద్వారా తెలుస్తున్నది.



అమరచింత



ఆత్మకూరు




కొత్తకోట



పెబ్బేరు



జోగులాంబ గద్వాల



అలంపూర్



కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు వివరిస్తున్న మూడో వార్డు కౌన్సిలర్ చీర్ల రజిని

### మాటిచ్చి తప్పారు

3

- డబ్బులు ఇచ్చిన వారికే పదవులు
- బీసీలను అనగదొక్కే ప్రయత్నం జరుగుతుంది
- కేవలం వెట్టి చాకిరీ చేయడానికే
- మమ్మల్ని వాడుకుంటున్నారు
- మూడు తరాలుగా కాంగ్రెస్ పార్టీకి మా సేవలు



ఫలితాలను విడుదల చేస్తున్న పీయూ ఉపకులపతి శ్రీనివాస్

### బి ఫార్మసీ ఫలితాలు విడుదల

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥ జిఎన్. శ్రీనివాస్ మరియు రిజిస్ట్రార్ ప్రొ॥ పి.రమేష్ బాబుతో కలిసి -మిగతా4లో..



### ఇది చారిత్రాత్మక ఘట్టం

- మేయర్ డిప్యూటీ మేరే ఏకగ్రీవం ఆదర్శం
- ప్రతి ఒక్క కార్పొరేటర్ కు ప్రత్యేక ధన్యవాదాలు
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ -మిగతా4లో..

# పేటలో కమల వికాసం

### మున్సిపాలిటీపై బీజేపీ జెండా

### చైర్‌పర్సన్‌గా శ్వేతా సత్య యాదవ్,వైస్ చైర్మన్‌గా మంజుల రాఘవేందర్ రెడ్డి



ఓటింగ్‌లో పాల్గొన్న ఎంపి డికె అరుణ

**నారాయణపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** నారాయణపేట మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ ఎన్నికలు రాజకీయంగా ఉత్కంఠభరితంగా సాగి చివరకు బీజేపీ ఎంపీ డీకే అరుణ సహకారంతో బీజేపీ ఖాతాలో చేరాయి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రత్యేక అధికారి రామ్ చందర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో బీజేపీ తరఫున కొండా శ్వేతా సత్య యాదవ్‌ను 5వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర ప్రతిపాదించగా, 1వ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ బలపరిచారు. కాంగ్రెస్ తరఫున అభ్యర్థిని ప్రతిపాదించగా,ఎన్నిక హోరా హోరీగా సాగింది. ఓటింగ్‌లో ఎంపీ డీకే అరుణ ఎక్స్ ఆఫీషియో ఓటుతో పాటు 11మంది బీజేపీ కౌన్సిలర్లు, ఒక స్వతంత్ర కౌన్సిలర్ మద్దతుతో కొండా శ్వేతా సత్య యాదవ్‌కు మొత్తం 13 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థికి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఎక్స్ ఆఫీషియో ఓటుతో పాటు 7 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఇద్దరు ఎంఐఎం., ఒక ఏఐ ఎఫ్‌బి కౌన్సిలర్ మద్దతు తెలిపారు. మొత్తం 11 ఓట్లు వచ్చినట్లు అధికారులు ప్రకటించారు.దీంతో 13 ఓట్ల ఆధిక్యంతో కొండా శ్వేతా సత్య యాదవ్‌ను చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి అధికారికంగా ప్రకటించి, ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. వైస్ చైర్మన్‌గా మంజుల రాఘవేందర్ రెడ్డి ఎన్నిక వైస్ చైర్మన్ ఎన్నికలో బీజేపీ తరఫున 6వ వార్డు కౌన్సిలర్ మంజులను రాఘవేందర్ రెడ్డి ప్రతిపాదించగా,ఓటింగ్‌లో ఆమెకు కూడా 13ఓట్లు లభించాయి. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థికి 9 ఓట్లుమాత్రమే రావడం గమనార్హం. కొందరు సభ్యులు తటస్థంగా ఉండటం కూడా ఎన్నికలో కీలకంగా మారింది అత్త-కోడళ్ల రాజకీయ హోరు ఈ ఎన్నికలో రాజకీయంగా అత్త-కోడలు" హోరు ఆసక్తికరంగా మారింది. ప్రధాన పార్టీల మధ్య ఎన్నో మలుపులు తిరిగిన ఈ పోటీలో చివరకు బీజేపీ పైచేయి సాధించింది. కౌన్సిలర్లలో ఎలాంటి మనస్పర్ధలు రాకుండా, విపక్ష శిబిరానికి సభ్యులు చేజారకుండా జాగ్రత్తలు తీసుకోవడంలో పార్టీ నాయకత్వం సఫలమైంది మొత్తానికి నారాయణపేట పురపాలక సంస్థపై కాషాయ జెండా ఎగరడంతో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి.



మున్సిప్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానిస్తున్న దృశ్యం



రఘుపతి రెడ్డి నివాసం ఎదుట ధర్నాకు దిగిన దృశ్యం

# హామీ ఇచ్చి మాట తప్పారు..

### - మద్దూరులో ఉద్రిక్తత

**మద్దూర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మద్దూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వివాదం చెలరేగింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ముదిరాజ్ సామాజిక వర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మద్దూర్ మున్సిపాలిటీలో మొత్తం 16 మంది కౌన్సిలర్లు వివిధ పార్టీల నుంచి గెలుపొందారు.అందులో ముగ్గురు ముదిరాజ్ వర్గానికి చెందిన వారు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలవగా, మరొకరు బీఆర్ఎస్ నుంచి విజయం సాధించారు. ఉమ్మడి మండల వ్యాప్తంగా బీసీ వర్గాల్లో ముదిరాజ్ కులం అధిక జనాభా కలిగి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఎన్నికల సమయంలో ముదిరాజులకు చైర్మన్ పదవి ఖాయం" అంటూ పార్టీ పెద్దలు హామీ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే ఎన్నికల అనంతరం చైర్మన్ పదవి బీసీల్లో మరో వర్గానికి, వైస్ చైర్మన్ రెడ్డి వర్గానికి కేటాయించడం వివాదానికి దారితీసింది.

**హామీ ఇచ్చి మాట తప్పారా?..**

కాంగ్రెస్ పార్టీ నుంచి చైర్మన్ హామీ పొందిన గడ్డమీద గోవిందుకు పదవి దక్కలేదని ఆరోపణలు వెల్లువెత్తాయి.అధికార పార్టీ నాయకులు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని ముదిరాజ్ వర్గం మండిపడింది. రేణివట్లకు -మిగతా4లో..

# బీసీలను వరించిన గద్వాల చైర్మన్ పీఠం

- ఎస్సీలకు వైస్ చైర్మన్...
- పారదర్శక పాలనకు ప్రాధాన్యత నిచ్చిన ఎమ్మెల్యే
- కొలువు దీరిన కొత్త పాలకులు
- ఎన్నికలకు హాజరై ఓటు వేసిన ఎంపీ మల్లు రవి
- ఓటు వేయని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి
- ఎంపీ ఓటుతో కాంగ్రెస్‌కు 20ఓట్లు రాగా...
- బిఆర్‌యస్, బీజేపీల భాగస్వామ్యంలో 18 ఓట్లు
- కలిసిరానీ పొత్తు, ఎమ్మెల్సీ ఓట్లు...
- ఆశించి భంగపడ్డ ఆశావహులు...
- బైకాట్ చేసి బయటకు వెళ్లిన బీజేపీ కౌన్సిలర్లు



ర్యాలీ లో గజ మాలతో సత్కరిస్తున్న అభిమానులు

**గద్వాల ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** గద్వాల బల్దియా చైర్మన్ పీఠం బీసీలకు వరించింది. రాజకీయ నేపథ్యం వున్న కుటుంబం నుండి, గొల్లయాదవుల సామాజిక వర్గానికి చెందిన తుమ్మల జయలక్ష్మి నరసింహులు ను చైర్మెన్ పర్సన్ గా ఎన్నుకున్నారు. అదేవిదంగా ఎస్సీ వర్గానికి చెందిన గంజిపేట శంకర్ ను వైస్ చైర్మన్‌గా ఎన్నుకోవడం జరిగింది. సోమవారం ఉదయం గద్వాల మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ నర్సింగ రావు ఆధ్వర్యంలో చైర్మెన్, వైస్ చైర్మన్ ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా 37 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థులను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మెన్, వైస్ చైర్మన్ ఎన్నికలను నిర్వహించారు. ఇక్కడి ఎమ్మెల్యే రెడ్ల సామాజిక వర్గాన్ని పెంచి పోషిస్తున్నారని అపవాదు ఉన్నా ఈ చైర్మెన్ ఎంపిక తో అది తొలిగిపోయిందని ఎమ్మెల్యే అనుచరులు అన్నారు. చైర్మెన్ ఎన్నికకు రెడ్ల సామాజిక వర్గం నుండి అభ్యర్థులు ఉన్నా బిసిలకు ప్రాధాన్యత నివ్వడం ఎమ్మెల్యే నీతి నిజాయితీ, పారదర్శక పాలనకు నిదర్శనం అన్నారు. ఈ ఎన్నికలకు ఎంపీ మల్లు రవి హాజరై తన ఓటును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు 16మంది వుండగా, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు, ఒక ఎంఐఎంతో కలిపి 19 ఓట్లు కాగా, ఎంపీ ఓటుతో కాంగ్రెస్‌కు 20 ఓట్లు వచ్చాయి.బిఆర్ యస్, బీజేపీలు భాగస్వామ్యంతో ముందుకు వచ్చిన, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అభ్యర్టుల ఓట్లు 11 ఓట్లు, బీజేపీ 7 ఓట్లు కలిపి 18 ఓట్లు కాగా వీరికి కోరం సరిపోక పోవడంతో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చైర్మెన్, వైస్ చైర్మన్ పీఠాలకు ఎన్నిక చేశారు. దీంతో బిఆర్ యస్, బీజేపీ పార్టీల నుండి పదవులను ఆశించిన ఆశావహులు భంగపడ్డారు. బీజేపీ కౌన్సిలర్ల బై కాట్...మున్సిపల్ కార్యాలయంలో 37 మంది కౌన్సిలర్ల పదవుల ప్రమాణ స్వీకారం అనంతరం బీజేపీ కౌన్సిలర్లు సమావేశ హాల్ నుండి బయటకు వచ్చి చైర్మెన్ , వైస్ చైర్మన్ ఎన్నికను బై కాట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్ -మిగతా4లో..

## ఏకగ్రీవ ఎన్నిక శుభపరిణామం

**మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నికపై వర్షం వ్యక్తం చేసిన ఎంఐఎం నాయకులు**


ఎమ్మెల్యే యెన్నం ను కలిసిన ఎంఐఎం నాయకులు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్‌లను అన్ని పార్టీల ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై జిల్లా ఎంఐఎం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మేయర్‌గా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన జి. మమత, డిప్యూటీ మేయర్‌గా మారేపల్లి సురేందర్ రెడ్డి ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల ఎంఐఎం జిల్లా అధ్యక్షులు హాది గారు, ఇన్‌చార్జ్ జాబేర్ , ఎంఐఎం కార్పొరేటర్లు, పట్టణ అధ్యక్షుడు సాదత్ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హాది మాట్లాడుతూ పట్టణంలో నూతన ఆనవాయితీకి శ్రీకారం చుడుతూ, అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేయడానికి కృషి చేసిన ఎమ్మెల్యే ను వారు ప్రత్యేకంగా అభినందించారు. మహబూబ్‌నగర్ నగర అభివృద్ధికి, ప్రజాసేవకు ఈ ఎన్నికలు కొత్త దిశను చూపుతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, నాయకులు తఖి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌ను రద్దు చేయాలి

**మండల వ్యవసాయ అధికారి రమేష్‌కు వినతి**


వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం తీసుకొచ్చిన యూరియా యాప్ అమలు వలన రైతాంగం తీవ్రమైనటు వంటి ఇబ్బందులు పడుతున్నారని యాప్‌ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ అనుబంధం ఉప్పునుంతల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ వినతి పత్రం అందజేశారు. సోమవారం రైతు సంఘం నాయకులు చింతల నాగరాజు, కంచే హుస్సేన్, ఉల్పర రవిలు తెలిపారు. రైతులకు అవసరమైనటువంటి యూరియా దొరకడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం యాప్ ను రద్దుచేసి పాత విధానంతోనే యూరియాను అవసరమైన మేరకు సరిపడా రైతులకు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్ కు అందజేశారు.

## డంపింగ్ యార్డ్ స్థలాన్ని మార్చమని వినతి


తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండలంలోని వెంకటాపురం గ్రామంలో ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ పాఠశాలకు సమీపంలో ఉన్నందువల్ల పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు దానివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సర్పంచ్ సురగొని భారతికి తెలియజేయడం జరిగింది. ఈ విషయంపై వెంటనే స్పందిస్తూ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని గ్రామ సర్పంచ్ సురగొని భారతి హామీ ఇస్తూ డంపింగ్ యార్డు స్థలాన్ని వేరే చోటికి మార్చే విధంగా చూడాలని సోమవారం శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజుకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సుర గౌని భారతి ఎల్లా గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ సామేలు, మాజీ ఉపసర్పంచ్ చంద్రుడు పాల్గొన్నారు.

## మక్తల్ మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కాంగ్రెస్ దే

**కొలువుదీరిన కొత్త పాలకవర్గం**

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికలలో అత్యధిక వార్డు కౌన్సిలర్లు గెలిచి కొత్త మున్సిపాలిటీ చైర్మన్ గా వాకిటి మానస ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా శైవిరెడ్డిని ఎన్నుకున్నారు. 15 వార్డులకు ఎన్నికలు నిర్వహించగా 12 వార్డులు కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలిచి పూర్తి మెజార్టీ సాధించారు. 12వ వార్డులో గెలుపొందిన రహీం పటేల్ బలపరచగా 12మంది కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్లు అందరు 14వ వార్డులో గెలిచిన వాకిటి మానసకు చేతులెత్తి వార్డు కౌన్సిలర్లు మద్దతు పలికారు. దీంతో చైర్మన్ ఎన్నిక పూర్తి మెజార్టీ సాధించి వాకిటి మానసతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. వైస్ చైర్మన్ గా తొమ్మిదవ వార్డు అభ్యర్థి ప్రమాణ స్వీకారం చేశారు.

## కాంగ్రెస్ హయాంలోనే మహిళల సంక్షేమానికి పెద్దపీట

**సిఎం ప్రవాసి ప్రజావాణి కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి**


శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ బొజ్జ గీతా అమరేందర్ రెడ్డి

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హయాంలోనే మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందని సిఎం ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఉప్పరి పల్లి గ్రామంలో సోమవారం గ్రామ మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, వారిని కోటీశ్వరులుగా చేయడమే సీఎం లక్ష్యమని అన్నారు. గ్రామ మహిళా సంఘం భవనం నిర్మాణం చేపడితే మహిళలు సంఘ సమావేశాలు తదితర అంశాలపై చర్చించు కోవడానికి వేదికగా ఏర్పడుతుందన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి, సీఎం ప్రవాసి ప్రజావాణి రాష్ట్రకోఆర్డినేటర్ బొజ్జఅమరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రేసోజు శ్రీనివాసా ఆచారి, పంచాయతీ రాజ్ ఎఇ మహేష్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ రావు, స్థానికులు తోటపల్లి వెంకటరెడ్డి, భాస్కర్ రెడ్డి, శేఖర్ గౌడ్, దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కౌన్సిలర్‌లకు సన్మాన సభ

**దేవరకద్ర, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఘనవిజయం సాధించిన బిఆర్ఎస్ కౌన్సిలర్లలకు సోమవారం ఘనంగా సన్మాన సభ నిర్వహించారు. దేవరకద్ర మున్సిపాలిటీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ సభకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన బిఆర్ఎస్ కౌన్సిలర్‌లకు, రాధ , పాండు, మాధవిలను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్చాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ విజయం ప్రజల్లో బిఆర్ఎస్ పై ఉన్న నమ్మకానికి, నిదర్శనమని పేర్కొన్నారు. కార్యకర్తల కృషి, సమిష్టి పోరాట ఫలితమే,ఈ గెలుపు సాధ్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి నరసింహారెడ్డి, మున్నూరు బాలరాజు, చర్మారెడ్డి, కొండా రెడ్డి, మోహన్ రెడ్డి, నజీర్, లడ్డూ, కొండ భాస్కర్ రెడ్డి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఉప్పునుంతల,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన పానుగంటి రమేష్ ఇటీవల చనిపోవడంతో ఆదివారం రాత్రి అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. గువ్వల బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ పిల్లల చదువుకోడానికి తాను సహాయం అందిస్తానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

**బిజెపిలో చేరిక...**


లక్ష్మాపూర్‌లో పానుగంటి రమేష్ కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డా. గువ్వల

లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన మాజీ వార్డు సభ్యురాలు తిరుపతమ్మ, ఒలిగి సైదులు, పానుగంటి బాలస్వామి , పానుగంటి కాశమ్మ, లక్ష్మమ్మ, కాశమ్మలు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు బిజెపి పార్టీ నాయకులు వావి వావిలాల రమేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి పానుగంటి చిన్నయ్య, కార్యదర్శి పానుగంటి కర్ణాకర్, ఉపాధ్యక్షుడు వావిలాల విష్ణు,వార్డు సభ్యుడు అన్వేషాచారి, తిరుపతమ్మ తదితరులున్నారు.

# భూత్పూర్ మున్సిపల్ చైర్మన్‌గా ముడావత్ బాలకోటి

- వైస్ చైర్మన్‌గా లిక్కి సూర్యకళ
- ఏకగ్రీవంగా ఎన్నుకున్న కౌన్సిల్ సభ్యులు
- చైర్మన్,వైస్ చైర్మన్లతో పాటు కౌన్సిలర్ల ప్రమాణీ స్వీకారాలు
- ప్రమాణాలు చేయించిన జెడ్పీ సీఈఓ,హాజరైన ఎన్నికల పరిశీలకురాలు


నూతన చైర్మన్,వైస్ చైర్మన్‌లతో పాటు కౌన్సిలర్లను సన్మానించి,శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపల్ నూతన చైర్మన్‌గా ఎనిమిదోవార్డు నుంచి కౌన్సిలర్ ముడావత్ బాలకోటి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వైస్ చైర్మన్‌గా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మాతృమూర్తి, పదోవార్డు కౌన్సిలర్ లిక్కి సూర్యకళ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం మున్సిపాలిటీలో ఏర్పాటైన ప్రత్యేక సమావేశంలో మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారాలు చేశారు.వీరిచేత జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్‌రెడ్డి ప్రమాణాలు చేయించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకురాలు కాత్యాయనీదేవి హాజరయ్యారు.అనంతరం చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు.చైర్మన్‌గా ఎనిమిదోవార్డు నుంచి కౌన్సిలర్‌గా గెలుపొందిన ముడావత్ బాలకోటి పేరును చైర్మన్‌గా ఒకటోవార్డు నుంచి కాంగ్రెస్ తరఫున గెలిచిన కౌన్సిలర్ ముడావత్ మాధురి ప్రతిపాదించగా,మూడోవార్డు నుంచి కాంగ్రెస్ తరఫున గెలిచిన కౌన్సిలర్ పాల్యావత్ లాల్య బలపరచడంతో మిగిలిన సభ్యుల నుంచి అభ్యంతరాలు లేకపోవడంతో బాలకోటి ఎన్నికను ఏకగ్రీవమని జెడ్పీ సీఈఓ,కమిషనర్ చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. దీంతో ముడావత్ బాలకోటి భూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు.వైఎస్ చైర్మన్‌గా పదోవార్డు నుంచి కాంగ్రెస్ తరఫున కౌన్సిలర్‌గా గెలిచిన లిక్కి సూర్యకళ పేరును ఐదో వార్డు నుంచి కాంగ్రెస్ తరఫున కౌన్సిలర్‌గా గెలిచిన కెంద్యాల పద్మ ప్రతిపాదించగా,తొమ్మిదో వార్డు నుంచి కాంగ్రెస్ తరఫున కౌన్సిలర్‌గా గెలిచిన వి చంద్రకళ బలపరచారు.సూర్యకళను వైస్ చైర్మన్‌గా ప్రతిపాదించి,బలపరిచిన మీదట సభ్యులైన కౌన్సిలర్ల నుంచి ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో లిక్కి సూర్యకళను వైస్ చైర్మన్‌గా అధికారులు ఏకగ్రీవ ఎన్నికగా ప్రకటించారు.భూత్పూర్ మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్మన్ ముడావత్ బాలకోటిని,వైస్ చైర్మన్ లిక్కి సూర్యకళను నూతన కౌన్సిలర్లు,అధికారులు ఇరువురిని అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాణాలు స్వీకారం చేసిన నూతన కౌన్సిలర్ల వివరాలను పరిశీలిస్తే ముడావత్ మాధురి(కాంగ్రెస్–ఒకటోవార్డు),నిమ్మల అన్నపూర్ణ(కాంగ్రెస్–రెండోవార్డు),పాల్యావత్ లాల్య(కాంగ్రెస్–మూడోవార్డు),గడ్డం ప్రేమ్‌కుమార్(బీఆర్ఎస్–నాల్గోవార్డు),కెంద్యాల పద్మ(కాంగ్రెస్–ఐదోవార్డు),కెంద్యాల శ్రీనివాసులు(బీజేపీ–ఆరోవార్డు),లత సూరన్నగారి(బీజేపీ–ఏడోవార్డు),ముడావత్ బాలకోటి(కాంగ్రెస్–ఎనిమిదోవార్డు),వి చంద్రకళ(కాంగ్రెస్–తొమ్మిదోవార్డు),లిక్కి సూర్యకళ(కాంగ్రెస్–పదోవార్డు)ఉన్నారు.వీరిచేత జెడ్పీ సీఈఓ వెంకటరెడ్డి,మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రావులు ప్రమాణాలు చేయించారు.నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ఏకగ్రీవంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ బాలకోటి,వైస్ చైర్మన్ లిక్కి సూర్యకళలను శాలువలు,పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా మున్సిపల్ కౌన్సిల్‌కు ఎన్నికైన కౌన్సిలర్లు,చైర్మన్,వైస్ చైర్మన్లను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి తదితరులు శాలువలు,పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# సమిష్టి కృషి ఫలితం

**మహబూబ్ నగర్ కార్పొరేషన్‌ను సీఎంకు కానుకగా ఇచ్చాం**

**కొందరు అత్యుత్సాహంతో దుష్ప్రచారం**

**కొత్త మేయర్ మమత, డిప్యూటీ మేయర్ సురేంద్ర రెడ్డికి**

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**


మేయర్ మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కాంగ్రెస్ కైవశం చేసుకోవడం పట్ల జడ్చర్ల ఎమ్మెల్యే, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జి జనంపల్లి అనిరుధ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ ఖాతాలో వేయడం ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సోమవారం జరిగిన ఎన్నికలలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన టి. మమత మేయర్‌గా, సురేందర్ రెడ్డి డిప్యూటీ మేయర్‌గా ఎన్నిక కావడం పట్ల అనిరుధ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ ఎన్నికలలో జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన అనేక మంది నాయకులు, కార్యకర్తలు అన్ని డివిజన్‌లలో ప్రచారం చేసి, మహబూబ్‌నగర్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారని, వారందరికీ తాను ధన్యవాదాలు తెలుపుతున్నానని అనిరుధ్ రెడ్డి చెప్పారు. కొత్తగా మేయర్, డిప్యూటీ మేయర్‌గా ఎంపికైన మమత, సురేందర్ లను అనిరుధ్ రెడ్డి అభినందించారు. అదేవిధంగా ఈ ఎన్నికలలో పదవుల కోసం ఆశపెట్టుకొని పదవులు రాని కారణంగా నిరాశ చెందిన వారు ఎవరైనా ఉంటే, అలాంటి వారి గురించి అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని, అలాంటి వారికి కూడా భవిష్యత్తులో మంచి అవకాశాలను కల్పించేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, ఈ విషయంలో ఎవరు నిరాశ చెందాల్సిన అవసరం లేదని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

**ఎవ్వరూ అరెస్టు కాలేదు..**

ఎవ్వరూ అరెస్టు కాలేదని, సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలను ప్రజలు నమ్మవద్దని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు అత్యుత్సాహంతో అసత్య ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిరాధారమైన వార్తలు, అపోహలు సృష్టించడం సరికాదని పేర్కొన్నారు.మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తనతోనే బస్సులో ఉన్నారని, ఎటువంటి అరెస్టు జరగలేదని ఆయన స్పష్టతనిచ్చారు. ప్రజలు అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని, వదంతులను పంచుకోవద్దని సూచించారు. అసత్య ప్రచారాలను ఖండిస్తూ, పార్టీ కార్యకర్తలు నాయకులు ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### ప్రభుత్వం రేష్నలైజేషన్ పేర ప్రభుత్వ పాఠశాలలను

# మూసివేయడం వెంటనే విరమించుకోవాలి


డిటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ప్రమాణం చేయిస్తున్న డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జక్క రామస్వామి

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేష్నలైజేషన్ పేరా ప్రభుత్వ పాఠశాలను మూసివేయాలని అమలు పరిచిన జీవో నెంబర్ 25 ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జక్క రామస్వామి డిమాండ్ చేశారు. సోమవారం అచ్చంపేట మండలంలోని హాజీపూర్ ప్రాథమికోన్నత పాఠశాల నందు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అచ్చంపేట మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెక్క రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరిచిన ఈవో నెంబర్ 25 ను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఈ జీవో ద్వారా గ్రామాలలో, తండాలలో పాఠశాలలను మూసి వేయడం సరైంది కాదని ఆయన హితవు పలికారు. పాఠశాలల విలీనాన్ని మూసివేయకుండా ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి,తరగతికి ఒక ఉపాధ్యాయుని, తరగతి ఒక్కొక్కగది నిర్మాణంచేసి పేదవర్గాల విద్యార్థులకు నైపుణ్యత కలిగిన గుణాత్మకమైన విద్యను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం డిటి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం రిటైర్మెంట్ అయినటువంటి ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగంలో వస్తున్నటు వంటి మార్పులను పేద వర్గాలకు అనుకూలంగా ఉండే శాస్త్రీయమైన, సమానమైన విద్యను అందించాలని కోరారు. ఉపాధ్యాయులు నిబద్ధత గా పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జక్క రామస్వామి,డిటినాయక్, మోతిరాం, నరసింహులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.డిటిఎఫ్ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగాఎన్నిక డిటిఎఫ్ అచ్చంపేటమండల నూతనకమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా విజయ్ కుమార్ ప్రాథమిక పాఠశాల (అంకి రోని పల్లి), ఉపాధ్యక్షులు గోపాలమ్మ (యుపిఎస్ హాజీపూర్),శంకర్ (ఆశ్రమ పాఠశాల అచ్చంపేట), ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్(ప్రాథమికపాఠశాల రంగాపూర్),కార్యదర్శులు రామంజలి (జెడ్‌పిపిహెచ్‌ఎస్ అచ్చంపేట), విజయశాంతి (జెడ్‌పిహెచ్‌ఎస్ బాలికల)పాఠశాల అచ్చంపేట,ఖాదర్ పాషా ప్రాథమిక పాఠశాల (దండాలం తండా),ఎస్ జ్యోత్స్న యుపిఎస్ హాజీపూర్,జిల్లా కౌన్సిలర్స్ నరసింహులు, మోతిరామ్, నాగేశ్వరరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ కృష్ణవేణి, సభ్యులు రాజు, కృష్ణయ్య లు ఎన్నికైనట్లు డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జక్క రామస్వామి వివరించారు.

# విద్యార్థులకు బహుమతులు ప్రధానం

**ఉప్పునుంతల,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతలలో సరోజినీ నాయుడు జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం ప్రార్థన సమయంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. భారత కోకిల సరోజినీ నాయుడు చిత్రపటం, జాతీయ చిహ్నాలపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు చక్కని చిత్రాలను గీసినట్లు రాజస్వా ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో సరోజిని నాయుడు జీవిత విశేషాలు, భారత స్వతంత్ర పోరాటంలో ఆమె పాత్ర పై విద్యార్థులు వ్యాసాలు రాసినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థుల్లో ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకంగా గ్రామర్ టెస్ట్, సెంటెన్స్ స్ట్రక్చర్స్ పై పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం రాజస్వామి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సరోజిని నాయుడు కేవలం గొప్ప కవయిత్రి మాత్రమే కాదని, మహిళా సాధికారతకు,స్వతంత్ర పోరాటానికి ఆమెగొప్పస్ఫూర్తి అని కొనియాడారు.విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. తదుపరి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి,ఉపాధ్యాయులు నీలంశ్రీధర్,పోకలసతీష్,ఆజ్మతుల్లా, శ్యాంసుందర్ గౌడ్, శ్రీనివాసులు, వీరోజు రాజు, శ్యామల గౌరీ, బిల్కిస్ కవిత , గోపి, లక్ష్మణ్, రాజ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## ప్రశాంతంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం


మద్దూరులో ప్రమాణ స్వీకరానికి పాల్గొన్న కౌన్సిలర్లు

**మద్దూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మద్దూరు నూతనంగా ఏర్పడిన మద్దూరు మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. రాజకీయ ఉత్కంఠల మధ్య జరిగిన ఈ కార్యక్రమం ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా సాగింది.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున 9 మంది కౌన్సిలర్లు విజయం సాధించగా, బిఆర్ఎస్ పార్టీకి చెందిన 6 మంది అభ్యర్థులు గెలుపొందారు. అదేవిధంగా ఒక స్వతంత్ర అభ్యర్థి కూడా విజయం సాధించారు. సోమవారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ ఢిల్లీకర్ సరస్వతి మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయగా, 6 వార్డు భాగ్యశ్రీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మిగతా 14 మంది కౌన్సిలర్లు కూడా తమ తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలన అధికారి సీతాలక్ష్మి, ఎన్నికల అధికారి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు పట్టణాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.మొత్తంగా నూతన మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటుతో పట్టణ అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం సరిఫికెట్ల పరిశీలన


**గద్వాల, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:** జిల్లాలో దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక నిమిత్తం సర్టిఫికేట్ పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమం ఈ నెల 18వ తేదీన ఐడిఓసిలోని మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నెం. 33లో నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు. హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్స్ ప్రతులను మరియు ఆన్లైన్ అప్లికేషన్తో పాటు సదరం సర్టిఫికేట్, ఆధార్, రేషన్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, విద్యా ధ్రువ పత్రాలు, బోనఫైడ్ సర్టిఫికెట్ మరియు మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్ కు దరఖాస్తు చేసిన వారు రూ.100/ బాండ్ పేపర్ పై నిరుద్యోగ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకొని రావలెను. పరిశీలనకు హాజరుకాని అభ్యర్థులను అనర్హులుగా పరిగణించబడుతారని ఆమె స్పష్టం చేశారు.

## కబడ్డీ క్రీడల్లో జిల్లా స్థాయికి వి సంజు




**కోయిలకొండ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** కోయిలకొండ మండల సీఎం కప్ క్రీడల్లో 2026 సంవత్సరానికి గాను మండలంలోని గార్లపాడు గ్రామం నుంచి కబడ్డీ క్రీడలకు వి సంజు ఎంపికై గ్రామస్థాయిలో ప్రతిభ కనపరచి మండల స్థాయికి ఎంపికై మండల స్థాయిలో ప్రతిభ కనబరచి నియోజకవర్గస్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన వి సంజు. జిల్లా స్థాయిలో జరిగే కబడ్డీ క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. వి సంజు మండల టీం కెప్టెన్ గా, నియోజకవర్గస్థాయి స్థాయి టీం కెప్టెన్ గా ఎన్నికై ఆల్ రౌండ్ ప్రదర్శన గావించడంతో అధికారులు ఉత్తమ క్రీడాకారునిగా అవార్డునిచారు. తన టీంను గెలిపించుకోవాలనే లక్ష్యంతో క్రీడల్లో రాణిస్తూ కీలక పాత్ర పోషించాడు. నియోజకవర్గ స్థాయిలో కోయిలకొండ మండలం రెండో స్థానంలో నిలిచింది. దీంతో మండల అధికారులు వి సంజను జిల్లా స్థాయికి ఎంపిక చేసి జిల్లాలో జరగబోయే కబడ్డీ క్రీడల్లో పాల్గొనే విధంగా వి సంజు నుప్రోత్సహిస్తు న్నారు. క్రీడాకారుడు వి సంజు గత 14 సంవత్సరాలుగా వివిధ క్రీడల్లో రాణిస్తూ జాతీయ క్రీడాకారునిగా కొనసాగు తున్నారు. వివిధ క్రీడా రంగాలలో విజేతగా నిలిచి అవార్డు సైతం అందుకున్నాడు. జిల్లా స్థాయికి ఎంపికైన వి సంజును గ్రామస్తులు అభినందించారు.

## నూతన మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌ను సన్మానించిన యువ నాయకులు


వైస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న యువ నాయకులు

**దేవరకద్ర,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపాలిటీ నూతన మున్సిపల్ వైస్ చైర్మన్‌గా యుగంధర్ రెడ్డిని దేవరకద్ర యువనాయకులు సన్మానించారు. సోమవారం దేవరకద్ర మున్సిపాలిటీలోని ఆలయంలో వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డిని శాల్వాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్ ,చంటిగౌడ్, లక్కీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ శివాలయంలో అమ్మవారికి వడి బియ్యం పక్వం



**ఉప్పునుంతల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో ఆదివారం రాత్రి 12 గంటలకు లింగోద్భవం నిర్వహించారు. ఆ సమయంలో విశేష ద్రవ్యములతో పవిత్ర నది జలాలతో ఏకవార రుద్రాభిషేకం చేశారు. తదనంతరం కోట ప్రశాంతి, కోట కిషోర్, కర్ణాటక నిర్మల, నారాయణ దంపతులచే పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం మహోత్సవం నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం అమ్మవారి వడి బియ్యం, పక్వం చేసి భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వనం పర్వతాలు, చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు, కర్నాటి నారాయణ, వనం వేణు, గుజ్జరి నరసింహ, మాకం మల్లయ్య, దాసుపత్రి శకుంతల, వనం గీత, గుర్రం హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# మాటిచ్చి.. తప్పారు

- డబ్బులు ఇచ్చిన వారికే పదవులు
- బీసీలను అనగదొక్కే ప్రయత్నం జరుగుతుంది
- కేవలం వెట్టి చాకిరీ చేయడానికే మమ్మల్ని వాడుకుంటున్నారు
- మూడు తరాలుగా కాంగ్రెస్ పార్టీకి మా సేవలు
- మూడో వార్డు కౌన్సిలర్ చీర్ల రజిని



కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు వివరిస్తున్న మూడో వార్డు కౌన్సిలర్ చీర్ల రజిని

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక అనంతరం అనూహ్యమైన పరిమాణం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే తనకు చైర్ పర్సన్ గా అవకాశం ఇస్తానన్నందుకే తాను కౌన్సిలర్‌గా పోటీ చేశానని, ఇప్పుడు మరొకరిని చైర్పర్సన్‌గా ఎన్నుకోవడంతో తన వార్డు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు మూడో వార్డు కౌన్సిలర్ చీర్ల రజిని అన్నారు. సోమవారం వనపర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎన్నిక అనంతరం మున్సిపాలిటీ ఆవరణ ముందు విలేకరులతో తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చీర్ల రజినీ భర్త కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జయరాములు ఉన్నప్పటినుండి తన తండ్రి రాజకీయాల్లో ఉండగా, ఇప్పుడు తాను దాదాపు మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నానన్నారు. మాలాంటి వారిని పక్కన పెట్టి ఎవరైతే డబ్బులు ఇస్తారో వారికే పదవులు అన్నట్టుగా వ్యవహరించడం సరికాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వెట్టి చాకిరి చేయించుకోవడానికి మాలాంటి వారిని వాడుకున్నారని, ఇది ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీలను అణగదొక్కే కుట్రేనని ఆయన ఆరోపించారు. డబ్బులు ఉంటేనే రాజకీయాల్లోకి రావాలనట్టుగా వ్యవహరించడం సరికాదని అసహనం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేస్తూ వస్తున్న మాలాంటి వారిని గుర్తించకపోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా ఆయన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

# 26 ఏళ్ళు పార్టీ కోసం కష్టపడ్డ..

- పార్టీ నన్ను నమ్మించి మోసం చేసింది
- బీఫామ్ ఇచ్చి ఉంటే గెలిచేవాడిని
- మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన ద్యారాపోగు వెంకటేష్



సమావేశంలో మాట్లాడుతున్న ద్యారాపోగు వెంకటేష్

**వనపర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** 26 ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డానని అలాంటిది నాకే టికెట్టు ఇవ్వకపోవడం దుర్మార్గమని వెంకటేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కలలో టికెట్ ఇస్తానని చెప్పి నమ్మించి నన్ను మోసం చేసిందని 21వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ధ్యారపోగు వెంకటేష్ సోమవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను 2000 సంవత్సరం నుంచి కాంగ్రెస్ పార్టీ కొరకుపని చేశానని. గత ఎన్నికలలో నాకు కౌన్సిలర్‌గా అవకాశం ఇస్తానని చెప్పి ఇవ్వలేదని ఈసా రి జరగబోయే ఎన్నికలలో టికెట్ కావాలని అడిగినప్పుడు వనపర్తి ఎమ్మెల్యే వేగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివసేనరెడ్డి నీకే టికెట్ ఇస్తాముపని చేసుకోమని చెప్పడం జరిగిందని ఈ తరుణంలో చిన్నారెడ్డి వర్గానికి ఆరు టికెట్లకు ఒప్పందం కుదుర్చుకున్నారని 21 వ వార్డు ఖచ్చితంగా చిన్నారెడ్డి వర్గానికి కావాలని పట్టుబట్టారని చేసేదేమీ లేక మేఘారెడ్డి మౌనం వహించారని ఆయన అన్నారు. పార్టీ కొరకు పని చేస్తున్నటువంటి నాకు అన్యాయం జరిగిందని, వార్డుతో సంబంధం లేనటువంటి ఆమెకు అవకాశం ఇవ్వడం ఏంటని ఈ వార్డులో ఏదైనా సమస్య తలెత్తితే ఆమెరెడీ అయిఇక్కడికి వచ్చేలోగాజరగాల్సిన వ్యవహారం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ వార్డులో డబ్బు గల బిజెపి,డబ్బు గల కాంగ్రెస్ గలవారుపోటీలో ఉన్న ఈ వార్డు ప్రజలు నీవునిలబడాలని నన్ను ఒప్పించినాతో తిరుగుతూ నాకు సహకరించి ప్రచారంలో తిరుగుతూ నాకు ఓట్లేసి నన్ను గెలిపిం చారు. ఇక్కడ కూడా నాకు మోసం జరిగింది గెలిచిందని నాకు అధికారులు తెలిపిన పైనుండి ఫోన్ రావడంతో ఎన్నికల అధికారులు రీకౌంటింగ్ తప్పు తప్పుగా తడబడుతూ చేశారని తిరిగినేను రీకౌంటింగ్ అడిగితే భయభ్రాంతులతో దూరం దూరంగా ఉంటున్నారని ఆయన అన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ నమ్మిన నాయకులను భుజాన వేసుకోకుండా డబ్బు ఉన్నటువంటి వారికి అవకాశం ఇస్తూడబ్బుతో కొనసాగే కాంగ్రెస్ పార్టీగా మార్చారని ఆయన అన్నారు. నాకు పార్టీ నుంచి కచ్చితంగా బీఫామ్ ఇస్తానని హామీ ఇచ్చినందువలన నేను నామినేషన్ వేయడం జరిగిందని బి ఫాం కొరకు కార్యాలయం ముందు నేనేఒక మామూలు వ్యక్తిగా మూడున్నర గంటలు వేచి చూశానని కనీసంనాకు ఇవ్వనని కూడానాతో చెప్పలేదని కనీసం నాతో కూడా ఆమెకు ఇస్తున్నానని కూడా చెప్పలేదని అందుకే నేను రెబల్గా పోటీ చేశానని అటువంటి నమ్మకంగా పని చేసేటటువంటి వారిని మోసం చేస్తూ నన్ను పార్టీ నుంచి బహిష్కరించడం దారుణమని ఈ బహిష్కరణను వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కీలక సమయంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరు



గైర్హాజరైన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

**నారాయణపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** నారాయణపేట మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి తనదైన రాజకీయ చాతుర్యాన్ని ప్రదర్శించారు.కీలకంగా మారిన బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కౌన్సిలర్లు మూడో వార్డు కౌన్సిలర్ నారాయణమ్మ, ఏడవ వార్డు కౌన్సిలర్ భరత్ ఉండగా,వారి మద్దతు ఎవరికి ఇవ్వకుండా ఇద్దరినీ గైర్హాజరు చేయించడం ద్వారా వ్యూహాన్ని అమలు చేశారు. గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ కౌన్సిలర్ల మద్దతు కాంగ్రెస్‌కే ఉంటుందని పుకార్లు వినిపించాయి. దీంతో కాంగ్రెస్‌శిబిరంలో చైర్మన్ పదవిపై ఆశలు పెరిగాయి. అదే నమ్మకంతో కాంగ్రెస్ నేతలు మున్సిపాలిటీకి హాజరయ్యారు.అయితే చివరి నిమిషంలో మాజీ ఎమ్మెల్యే ఎలాంటి పక్షపాతం లేకుండా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు సమాన దూరంపాటిస్తూ రాజకీయంగా ఖంగుతినిపించారు.రెండు పార్టీలకు స్పష్టమైన మద్దతు ప్రకటించ కుండా తటస్థ వైఖరి అవలంబించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి రాజకీ య నష్టం కలగకుండా జాగ్రత్తపడిన ఆయన నిర్ణయం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

# చైర్మన్ ఎన్నికల్లో ప్రలోభాల ఆరోపణలు

## - బీఆర్ఎస్ కౌన్సిలర్ల నిరసన - మెమోరాండం సమర్పణ



మెమోరాండం సమర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**మద్దూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. అధికార పార్టీకి అనుకూలంగా అధికారులు వ్యవహరిం చారని బీఆర్ఎస్‌కు చెందిన ఆరుగురు కౌన్సిలర్లు ఆరోపించారు. చైర్మన్ పదవికి తమకు నామినేషన్ అవకాశం ఇవ్వలేదని, ప్రలోభాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు.ఈ క్రమంలోమున్సిపల్ అధికారులతో వాగ్వాదం చోటుచేసుకుంది.అయితే ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించామని అధికా రులు స్పష్టం చేశారు.అనంతరం బీఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సి పల్ కమిషనర్ శ్రీకాంత్‌కు మెమో రాండం సమర్పించి అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దినేష్, నర్సింలు, మోలానా, లింగా నాయక్, గోపాల్ తో పాటు పార్టీ సీనియర్ నాయ కులు శివకుమార్, బసప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను అభినందించిన సంఘం నాయకులు

**గద్వాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మున్సిపల్ ఎలక్షన్ ఫలితాలలో ముదిరాజు ముద్దుబిడ్డలైన 5 మంది కౌన్సిలర్లుగా గెలవడంతో వారిని ముదిరాజ్ సంఘ నాయకులు జిల్లా ముదిరాజ్ మహాసభ కమిటీ సభ్యులు వాకిటి నరసింహులు, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి లక్ష్మన్న,జిల్లా అధ్యక్షులు, కొత్తపాలెం సురేష్,జిల్లా ఉపాధ్యక్షులు తెలుగోనిపల్లి బీచుపల్లి, జనరల్ సెక్రటరీ,జిల్లా డైరెక్టర్లు ఉమిత్యాల వీరేష్,రేకులపల్లి సవరన్న,గట్టు వెంకటేష్‌లు అభినందించారు.గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో ముదిరాజులైన టి.ఎన్. ఆర్. జగదీష్, గువ్వల గోపాల్,వంట భాస్కర్,చంద్రశేఖర్, డి.టీ.డీ.సి నరసింహులు నూతన కౌన్సిలర్ గా గెలుపొందిన వారికి జోగులాంబ గద్వాల జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ తరపున హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు తెలిజేస్తున్నట్లు వారు తెలిపారు.

# దేవరకద్ర కాంగ్రెస్‌కు కంచుకోట

- ప్రజలు మరోమారు రుజువు చేశారు
- పతిపక్షాలు ఇకనైనా తప్పుడు ప్రచారం మానుకోవాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
- దేవరకద్ర మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఏకగ్రీవం
- మున్సిపల్ చైర్మన్‌గా జిఎస్ దమయంతి
- మున్సిపల్ వైస్ చైర్మన్‌గా యుగంధర్ రెడ్డి



దేవరకద్ర మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



కౌన్సిలర్లతో ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపాలిటీ కాంగ్రెస్‌కు కంచుకోట అనిమరో మారు రుజువైందని, ఈ విజయం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో సాధించిందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో చైర్మన్, వైస్ చైర్మన్, ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా మున్సిపాలిటీ చైర్పర్సన్ గా మూడవ వార్డ్ కౌన్సిలర్ జిఎస్ దమయంతి, వైస్ చైర్మన్ గా 12 వ వార్డు కౌన్సిలర్ యుగంధర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీలోని నూతన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన దమయంతికి, వైస్ చైర్మన్ గా ఎన్నికైన యుగంధర్‌రెడ్డికి,కాంగ్రెస్ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి.అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో ప్రజా పాలనకు ఓటర్లు పట్టం కడువు తీర్పు ఇచ్చారని, ఇప్పటికైనా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించినదేవరకద్ర, కొత్తకోట,బూత్పూర్, మున్సిపాలిటీ ప్రజలకు, అధికారులకు, పోలీసు అధికారులకు, మీడియా మిత్రులకు, దేవరకద్ర ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి,ఎన్నికల్లో పునారావృతం అవుతాయని రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మహావృక్షం, ఒక నాయకుడిని, నియోజకవర్గాన్ని బేరీజు వేసుకొని పార్టీ నడవదు. చిన్నా కార్యకర్త నుంచి సీఎం వరకు వారి మనసులో మాట చెప్పే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ఉంది అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన మున్సిపాలిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు,నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, కష్టపడి పనిచేసి ప్రజలమన్ననలు పొందాలని దేవరకద్ర ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్ రెడ్డి, గుడిబండ అమరేశ్వర్ రెడ్డి, గోపన్ పల్లి సర్పంచ్ బాలరాజ్, శ్రీకాంత్‌రెడ్డి, రాంబాబు,లక్ష్మికాంత్‌రెడ్డి, ఫరూక్ అలీ,అంజన్ కుమార్‌రెడ్డి, కొండ శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, చంద్రమౌళి, కుష్బూ,ముచ్చింతల సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కురుమూర్తి చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, దేవరకద్ర కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన నూతన పాలకవర్గం

**వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మాధవి మిడిదొడ్డి, వైస్ చైర్ పర్సన్‌గా గురకొండ మధుసూదన్ గౌడ్**



ప్రమాణ స్వీకారం చేస్తున్న చైర్ పర్సన్ మిడిదొడ్డి మాధవి, వైస్ చైర్ పర్సన్ గురకొండ మధుసూదన్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్నికైన 33 మంది సభ్యులను జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు వనపర్తి మున్సిపాలిటీలో పరోక్ష విధానం ద్వారా చైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్ ఎన్నిక కొరకు సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం నూతన పాలకవర్గం కొలువుదీరింది. మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు అందరికి ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం 12.30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ కూడా ప్రశాంతంగా ముగిసింది. 33 మంది సభ్యులున్న వనపర్తి మున్సిపాలిటీ లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు చట్ట ప్రకారం 17 మంది సభ్యుల కోరం అవసరం ఉండగా, సమావేశానికి 22మంది (20 మంది కాంగ్రెస్+ ఇద్దరు స్వతంత్రులు) సభ్యులు హాజరయ్యారు. కోరం సభ్యుల ప్రతిపాదన మేరకు అధికారులు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో వనపర్తి పురపాలిక చైర్ పర్సన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి మాధవి మిడిదొడ్డి పేరును 13వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి పరుశరాం ప్రతిపాదించగా 4వ వార్డు కౌన్సిలర్ గంధం శరవంద బలపరిచారు.మరో అభ్యర్థి పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో మాధవి మిడిదొడ్డిను చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి ప్రకటించారు. అనంతరం వైస్ చైర్ పర్సన్ గా గురకొండ మధుసూదన్‌గౌడ్ పేరును 5వ వార్డు కౌన్సిలర్ బాపన్ పల్లి వెంకటేశ్వర్లు ప్రతిపాదించగా,31వ వార్డు కౌన్సిలర్ బి.విజయలక్ష్మి బలపరిచారు. మరో పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో వైస్ చైర్ పర్సన్‌గా గురుకొండ మధుసూదన్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.అనంతరం ప్రత్యేక అధికారి చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లను ప్రమాణ స్వీకారం చేయించారు.ఈకార్యక్రమంలోమునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ఎన్నికల అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎన్నికైన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గం

- మున్సిపల్ చైర్మన్‌గా సీఎం సురేష్
- మున్సిపల్ వైస్ చైర్మన్‌గా మాల నరసింహుడు



కొలువు దీరిన పాలకవర్గం దృశ్యం

**అయిజ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** పురపాలికలో నూతన పాలకవర్గం కొలువు తీరింది సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని 13వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన సీఎం సురేష్ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టారు. వైస్ చైర్మన్ గా 8వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన మాల నరసింహుడు పదవి బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఎన్నికల అధికారి నాగేంద్రం ఆధ్వర్యంలో 20 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా ఓటింగ్ నిర్వహించగా అధికార కాంగ్రెస్ పార్టీ కి ఏడుగురు కౌన్సిలర్లు మాత్రమే చేతులెత్తగా బీఆర్ఎస్ పార్టీకి 13 మంది కౌన్సిలర్లు చేతులు ఎత్తడంతో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక సజావుగా జరిగిపోయింది. అనంతరం మీడియా సమావేశంలో చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి ధ్యేయంగా తమ పని చేస్తామని మున్సిపాలిటీకి నేరుగా వచ్చే నిధులనుండి ఎలాంటి అవరోధాలు లేకుండా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రతిపక్ష నాయకుల కల్లబల్లి మాటలు తాము పట్టించుకోమని మాకంటూ ప్రత్యేక విజన్ ఉందని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి దెయంగా త్వరలోనే కార్యచరణ ప్రకటిస్తామనిచైర్మన్ అన్నారు.అనంతరం పట్టణ పరిధిలోని వాల్మీకి దేవాలయం మరియు శ్రీశ్రీశ్రీక వీరేశరా దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల కౌన్సిలర్లు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్మకూర్‌లో కొలువుదీరిన కాంగ్రెస్ పాలకవర్గం

- మున్సిపల్ చైర్మన్‌గా జి.నాగమణి
- మున్సిపల్ వైస్ చైర్మన్‌గా నల్లగొండ శ్రీనివాసులు



ఆత్మకూర్ పాలకవర్గంగా ఎన్నికైన సభ్యులు

**ఆత్మకూర్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్‌గా జి.నాగమణి, వైస్ చైర్ పర్సన్‌గా నల్లగొండ శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికై కొలువు తీరారు. పట్టణంలోని పది వార్డులకు కొత్తగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లకు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం పట్టణంలోని ఏడవ వార్డు అభ్యర్థిగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాగమణి చైర్పర్సన్‌గా ఎంపికకాగా రెండవవార్డ్ నుండి కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన కౌన్సిలర్ నల్లగొండ శ్రీనివాసులు వైస్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధిశాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి అండదండలతో ఆత్మకూర్ పట్టణాన్ని పురోగమనంలో పరిగెత్తించేందుకు తాము శక్తి వంచన లేకుం డా కృషి చేస్తామని వారుపేర్కొన్నారు. ఇప్పటికే పట్టణానికి మంజూరైన అభివృద్ధి పనులుకొనసాగుతున్నాయని రానున్న వేసవి కాలంలో తక్షణమే తాగునీటి ఎద్దడి తీర్చేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడమే కాకుండా పట్టణంలోని ప్రధాన వార్డులలో సిసి రోడ్ల నిర్మాణాలు మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టనున్నట్లుగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు బిజెపి పార్టీకి చెందిన ముగ్గురు టిఆర్ ఎస్ పార్టీకి చెందిన ఒక రూ ప్రమాణ స్వీకారం చేశారు.

# పదవులు అలంకారప్రాయం కాకూడదు

- నిత్యం ప్రజాసేవలో ఉండి ప్రజల మన్ననలు పొందాలి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన 8 మంది కౌన్సిలర్‌లను, సిపిఎం కౌన్సిలర్‌ను ప్రమాణ స్వీకరణ అనంతరం తమ స్వగృహంలో సన్మానించి, అభినందించారు. పార్టీ నిర్ణయానికి,ప్రజాసేవకు కట్టుబడి పనిచే యాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ కౌన్సిల్లను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ అధికారప్రతినిధి వాకిటి మాట్లాడుతూ నాయకునికి, పార్టీకి విధేయతతో ఉంటూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్,పలుస రమేష్ గౌడ్,నందిమల్ల అశోక్, దేవర్ల నరసింహ, జాత్రునాయక్, ధర్మానాయక్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, డి.కురుమయ్య, పుల్లన్న,గంధంవిజయ్,గొర్ల బాలయ్య,జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము,మందారాము, బాబునాయక్ ఉన్నారు.



కౌన్సిలర్లను సన్మానిస్తున్న మాజీ మంత్రి

# అమరచింత మున్సిపాలిటీ పీఠాన్ని దక్కించుకున్న కాంగ్రెస్

**అమరచింత ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికలలో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో అమరచింత మున్సిపాలిటీలో హంగ్ ఏర్పడింది. మున్సిపల్ ఫలితాలలో కాంగ్రెస్ 3, టిఆర్ఎస్ 3, బిజెపి3, సిపిఎం1 స్థానాలు స్థానాలు దక్కించుకున్నాయి. పాలకవర్గం ఏర్పాటు కోసం టిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లు గత మూడు రోజులుగా చర్చలు జరపడంతో టిఆర్ఎస్ పార్టీ రెండున్నర ఏళ్ళు, బిజెపి పార్టీ రెండున్నర ఏళ్ళు ఒప్పందం కుదిరించుకున్నాయి. సోమవారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా అమరచింత లో అనుయ పరిణామం చోటు చేసుకున్నది. అమరచింత మున్సిపాలిటీ రెండో వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి జింక సువర్ణ కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ గా ఇస్తామని లోపాయ కారేగా ఒప్పందం చేసుకుంది. టిఆర్ఎస్ పార్టీ ఓటుతో కాంగ్రెస్ పార్టీకి ఐదు స్థానాలు ఉండడంతో ఎక్స్ అఫీషియల్ ఓటర్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఓటు వేయడంతో జింక సువర్ణను కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ గా ఎన్నికల అధికారులు ప్రకటించారు. అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ పర్సన్ గా ఐదో వార్డ్ కౌన్సిలర్ రాధమ్మను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన జింక సువర్ణ రవిని వైస్ చైర్ పర్సన్ రాధమ్మ, కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు.

# మున్సిపాలిటీలలో... కొలువుదీరిన పాలకవర్గాలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని 3 మునిసిపాలిటీలలో సోమవారం పాలకవర్గాలు కొలువుదీరాయి. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ చైర్మన్ గా తీగల సురేంద్ర, వైస్ చైర్మన్‌గా బాదం రమేష్, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్‌గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ గా మొహమ్మద్ షానవాజ్‌ఖాన్, కొల్లాపూర్‌మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా రెడ్డి జ్యోతి, వైస్ చైర్మన్‌గా షేక్ రహీం పాషాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాగర్ కర్నూలు జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముగిశాయి. మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌ల ఎన్నిక ప్రక్రియ వరకు సజావుగా సాగడం ప్రజలు మూడు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వడంతో ఎక్కడకూడాహంగ్ అవకాశాలు లేకపోవడంతో ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగిందని చెప్పవచ్చు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు

**కోయిలకొండ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో విస్తరిస్తున్న సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సును కోయిలకొండ మండలం వింజమూరు గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర సోమవారం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు వై ఆర్ జి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు వై ఆర్ జి స్వచ్ఛంద సంస్థ సూపర్వైజర్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ హెచ్ఐవి, టిబి తదితర వ్యాధుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానాలపై ప్రజలకు అవగాహనకల్పించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు హెచ్ఐవి పరీక్షలు నిర్వహించు కోవాలని సూచించారు. హెచ్ఐవి కలిగిన వ్యక్తి పట్ల వివక్ష చూపడం నేరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్‌లో ప్రభలే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నెమ్మ రాములు, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, వాలంటరీస్, ఎస్ హెచ్ జి మెంబర్స్,సిఎల్ డబ్ల్యూ బాలరాజ్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోధనకు వీడ్కోలు..

# ప్రజాసేవకు బాధ్యతలు




బోధనకు వీడ్కోలు పలికి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన దమయంతి

**దేవరకద్ర, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** సుదీర్ఘకాలం ఉపాధ్యాయురాలిగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఆమె, నేడు ప్రజాసేవలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయురాలిగా పదవి విరమణ చేసినఅనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా దమయంతి పదవీ బాధ్యతలు స్వీకరించి, ప్రజల ఆశలకు ప్రతీకగా నిలిచారు. విద్యారంగంలో అంకితభావంతో సేవలందించిన ఆమె క్రమశిక్షణ, నిబద్ధత,బాధ్యతాయుతమైన విధానాలతో గుర్తింపు పొందారు. అదే సేవా భావంతో దేవరకద్ర మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులమెరుగుదల, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని దమయంతి ఈ సందర్భంగా తెలిపారు.పదవి బాధ్యతలుస్వీకరించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాటి నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలుతెలిపారు.ఒక వైపుబోధనకు వీడ్కోలు పలికిన, మరోవైపు ప్రజాసేవకు అంకితం అవుతూ ఆమె ప్రయాణం అనేకమందికి ప్రేరణగా నిలుస్తుందని వారు ప్రశంసించారు.

# కొల్లాపూర్ పుర పాలకవర్గం ప్రమాణ స్వీకారం

- మున్సిపల్ చైర్మన్‌గా రెడ్డిజ్యోతి
- మున్సిపల్ వైస్ చైర్మన్‌గా షేక్ రహీంపాషా
- హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు



నూతన పాలకవర్గ సభ్యులతో మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కొల్లాపూర్ పట్టణంలో పురపాలక సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారం స్థానిక ఏంపీడీవో కార్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం కొనసాగింది. పాలకవర్గ ఎన్నిక సామరస్యంగా కొనసాగింది. మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 19 వార్డులకు గాను 16 వార్డుల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో ఏకపక్ష తీర్పిచ్చిన కొల్లాపూర్ పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నూతన ఒరవడితో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముంగిట ఉంచి, కొల్లాపూర్ ను ఆదర్శ మున్సిపాలిటీ తీర్చిదిద్దడానికి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం కృషి చేయాలన్నారు. అవినీతికి, కక్ష్య సాధింపులకు ఆస్కారం లేకుండా పారదర్శక పాలన చేయాలని సూచించారు. వారికి ఎల్లప్పుడూ సహాయ సాకారాలు ఉంటాయని స్పష్టం చేశారు.

## ఇది చారిత్రాత్మక ఘట్టం

**మొదటి పేజీ తరువాయి భాగం..**
ఏకగ్రీవం కావడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పార్టీ భేదాలను పక్కనబెట్టి, పట్టణ అభివృద్ధి, ప్రజా సేవ కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్పొరేటర్లు ఏకమై తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి సహకరించిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కు, బిఆర్ఎస్, బిజేపి, ఎంఐఎం రాజకీయ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మహబూబ్‌నగర్ నగర అభివృద్ధికి ఇది నూతన దిశగా, సువర్ణ అధ్యాయంగా నిలవాలని మనసారా ఆకాంక్షి స్తున్నట్లు తెలిపారు.

## హామీ ఇచ్చి మాట తప్పారు..

**మొదటి పేజీ తరువాయి భాగం..**
చెందిన నాయకులు, కార్యకర్తలు రేణివట్ల రోడ్డులోని రఘుపతి రెడ్డి నివాసం ముందు ధర్నాకు దిగారు.

**ఉద్రిక్తత – లాఠీచార్జ్ :** గడ్డమీద గోవిందు భార్య ఉష ఆధ్వర్యంలో మహిళలు, అనుచరులు నిరసన చేపట్టారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. గుంపును చెదరగొట్టేందుకు లాఠీచార్జ్ నిర్వహించినట్లు సమాచారం.

**సామాజిక వర్గాల్లో ఆగ్రహం:** అధిక జనాభా ఉన్న వర్గాన్ని పక్కనబెట్టడం అన్యాయమని ముదిరాజ్ నేతలు విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత విస్మరించడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. మొత్తంగా మద్దూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎంపిక రాజకీయంగా కాకుండా సామాజిక సమతౌల్యాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఎన్నికల హామీలపై స్పష్టత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బీసీలను వరించిన గద్వాల చైర్మన్ పీఠం

**మొదటి పేజీ తరువాయి భాగం..**
రామాంజనేయులు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ నుండి కౌంటింగ్ వరకు ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. గద్వాల ఎన్నికల నిర్వహణను తప్పు పట్టారు. ఇది ప్రజా స్వామ్య ఎన్నిక కాదని, అధికార బాలంతో జరిగిన ఎన్నిక అని అందుకే చైర్మెన్, వైస్ చైర్మన్ ఎన్నికను బహిస్కరిస్తున్నామని ఆయన అన్నారు. గద్వాల అభివృద్ధికి కట్టుబడి వున్నాం...ఎమ్మెల్యే... బండ్ల అభివృధి జరగాలంటే అధికార పార్టీ సహాయ సహకారాలు అవసరమని, సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో, నూతనంగా ఎన్నికైనమున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల సహకారంతో, గద్వాల మున్సిపాలిటిని అన్నివిధాలుగా అభివృద్ధి చేయుటకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకుమున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు రావడానికి సహకరించిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ రాములు నాయక్, డిసిసి అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, కాంగ్రెస్ అధిష్టాన నాయకులకు, గద్వాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ...చైర్మెన్, వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరంకాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి ప్రధాన రహదారులపై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మన్ లతో పాటు, గట్టు తిమ్మప్ప తుమ్మల నరసింహులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవం..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**
చవిచూశారు. పార్టీని క్రమశిక్షణలో నడిపేవారు, స్థానికంగా మరింత బలోపేతం చేసేవారికి పదవులు కట్టబెడితే పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని భావించిన అధిష్ఠానం మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నికలకు సంబంధించి పేర్లను గోప్యంగా ఉంచినట్లు తెలిసింది. క్యాంపు నుంచి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న అధికార పార్టీ కౌన్సిలర్లకు అధిష్టానం నుంచి సీరియస్‌గా అందిన సూచనల మేరకు అందరూ కట్టుబడి ఏకగ్రీవ ఎన్నికకు సహకరించడం చారిత్రక ఘట్టంగా చెప్పవచ్చు. ఎలాంటి గొడవలకు, భేదాభిప్రాయాలకు తావు లేకుండా మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నిక అంతా సవ్యంగా జరగడం వెనక మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ ఉన్నట్లు సమాచారం. అందరినీ దారిలో పెట్టి, పార్టీ లైన్ దాటే వారిపై క్రమశిక్షలు ఉంటాయని హెచ్చరికలు క్లియర్ గా చేరవేయడంతో అంతా ఒకే అయినట్లు తెలిసింది. ఏది ఏమైనా ముదిరాజ్ వర్గానికి చెందిన గుమాల్ మమత ను మేయర్‌గా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మారేపల్లి సురేందర్ రెడ్డిని డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అంతా సవ్యంగా సాగడంఒకగొప్ప సందర్భం శుభసూచకంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇకమీదట రాజకీయాలను వ్యక్తిగత ఇమేజ్ ను పక్కన పెట్టి పార్టీ కోసం పాలమూరు అభివృద్ధి కోసం ప్రతి ఒక్క కార్పొరేటర్ కృషి చేయాలని, వడ్డించేవాడుమనవాడే కావడంతో కార్పొరేషన్‌ను నెంబర్‌వన్‌గా నిలిపేందుకు పూర్తిసహాయసహకారాలుఅందించాలనిరాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## జర్నలిస్టులపై అసభ్య వ్యాఖ్యలు చేసిన పోలీస్ అధికారి

**దేవరకద్ర, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ప్రమాణ స్వీకారం సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న సమయంలో దేవరకద్ర జర్నలిస్టులపై అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ అసభ్య పదజాలంతో మాట్లాడిన ఘటన కలకలం రేపింది. ప్రజా సమస్యలపై సమాచారం సేకరిస్తున్న జర్నలిస్టులను ఉద్దేశించి అక్కడ, ఇక్కడ, సోపుటప్ చేయడానికి వచ్చారా అని అవమానకర వ్యాఖ్యలు చేశారు. సమాచారం సేకరించడం జర్నలిస్టుల హక్కు కాగా, దానిని తక్కువ చేసేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని దేవరకద్ర జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియాపై ఇలాంటి ప్రవర్తన తగదని, సంబంధిత పోలీస్ అధికారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## అండర్ -16 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం

**నవాబుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాకజాల గ్రామంలో నిర్వహించిన అండర్16 క్రికెట్ టోర్నమెంట్‌ను విజయ వంతంగా నిర్వహించారు. కాకర్జాల్ గ్రామంలో అండర్ 19 క్రికెట్ టోర్న మెంట్ నిర్వహించడం జరిగింది. మండల వ్యాప్తంగా 35 టీంలు పాల్గొనగా, చివరకు ఆర్సిపూర్ తాండ మొదటి బహుమతి తీసుకోవడం జరిగింది. మొదటి బహుమతి రూ.2500, రెండవబహుమతి వీరన్నపల్లి తండాకురూ. 1500 వందలుగా విజేతలకు బహుమతులుఅందజేశారు. టోర్నమెంట్ ఆర్గనైజర్లు కావలి ఎండిఉమర్, అంజి, యదియాదవు ఎండీ ఉమర్, కావలి యాది నాగరాజ్, దివాకర్‌యాదవ్, గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దల సహకారంతో విజయవంతంగా ముగించుకున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## అంబేద్కర్ అందరివాడు

**నవాబుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** డా.బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు కొందరి వాడు కాదని మండల వ్యాప్త దళిత బహుజన నాయకులు నవాబుపేట సర్పంచ్ గీతారాణి సుధాకర్ ఎంపీడీవో జయరాం కు వినతి పత్రాలు అందజేశారు. నవాబుపేట మండల కేంద్రంలోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ దళిత బహుజన శ్రామిక యూనియన్ డిబిఎస్ యూ మాలమనాడు మాల మహానాడు లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు తెలంగాణ చర్మకారుల సంఘం లంబడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోఅంబేద్కర్ విగ్రహం స్థలంలో వేరే విగ్రహాన్ని పెట్టి మనోభావాలను దెబ్బతీయొద్దని ఎంపీడీవో జయరాములుకు వినతిపత్రం అందజేయడం జరిగింది. వెంటనే స్పందించిన నవాబుపేట సర్పంచ్ గీతారాణి నేను కూడా మహిళా సర్పంచ్ గా విజయం సాధించానంటే అది అంబేద్కర్ పుణ్యం అని గుర్తు చేశారు. అందుకోసం మీ నిర్ణయాలకుకట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాదాసు శాంతయ్య మాదిగ, డిబిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఆనందు డిఎస్పి జిల్లా అధ్యక్షులు ధార రామచంద్రయ్య, రుద్రారం సర్పంచ్ రవి, లోకి రావు సత్యం, మాజీ సర్పంచ్ ఎల్ హెచ్‌పిఎస్ నాయకులు చందర్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కోస్గి శంకర్, మాదిగతెలంగాణ చర్మకారులసంక్షేమ సంఘం మధు, లోకిరావు యాదయ్య, లింగంపల్లిశాంతయ్య, కూచూరుశేఖర్, ఎన్మనగండ్లవెంకటయ్య పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గద్వాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

**◆ ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఓటు వినియోగించుకున్న ఎంపీ మల్లు రవి ◆ ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన అదనపు కలెక్టర్ నర్సింగరావు**




కాంగ్రెస్ చైర్మెన్ అభ్యర్థి ఎన్నికకు చేయి ఎత్తి మద్దతు తెలుపుతున్న ఎంపీ మల్లు రవి, కాంగ్రెస్ కౌన్సిలర్లు

**గద్వాల ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** గద్వాల పురపాలక సంఘం చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించినట్లు అద నపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు తెలిపారు. సోమవా రం గద్వాల పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించి 37 వార్డుల సభ్యులుగా ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పదవుల ఎన్నిక కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఎన్నికైన సభ్యులతో అదనపు కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తరపున 33వ వార్డు నుంచి కౌన్సిలర్ గా ఎన్నికైన జయలక్ష్మిని చైర్ పర్సన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున 35వ వార్డు నుంచి ఎన్నికైన ఎండి బాబర్ ప్రతిపాదించగా, 28వ వార్డు నుంచి కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ బలపరిచారు. బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి 23వ వార్డు సభ్యురాలిగా గెలుపొందిన అనిత కుమారిని అదే పార్టీ నుంచి ఏడవ వార్డు సభ్యుడిగా గెలుపొందిన జగదీష్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా ప్రకటించగా, 20వ వార్డు సభ్యులు నరసింహులుఆమె అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. చేతులెత్తే విధానంలో ఇరు పార్టీల నుంచి చైర్పర్సన్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిలో మొదట అనిత కుమారికి చేతులెత్తే విధానంలో ఓటు వేయాల్సిందిగా అదనపు కలెక్టర్‌నర్సింగరావు కోరారు. బిఆర్ఎస్ నుంచి గెలుపొందిన 11 మంది సభ్యులు అనిత కుమారికి మద్దతుగా చేతులెత్తే విధానం ద్వారా మద్దతు ప్రకటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తరపున చైర్పర్సన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన జయలక్ష్మికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన 16 మంది, స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన ఇరువురు, ఎంఐఎం నుంచి గెలుపొందిన ఒకరు మొత్తం 19 మంది కౌన్సిల్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేతులెత్తే విధానంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి చెయ్యి ఎత్తు విధానం ద్వారా ఓటు వేయడంతో మొత్తం కోరంకు కావలసిన 20 మంది మద్దతు ఉండడంతో జయలక్ష్మిని గద్వాల పురపాలక సంఘం చైర్పర్సన్ గా ఎన్నికైనట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రమే విప్ జారీ చేయడం జరిగిందని, ఇతర పార్టీల నుంచి విప్ జారీ చేయబడలేదని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నర్సింగరావు పేర్కొ న్నారు. అనంతరం వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి 14వ వార్డు సభ్యుడు శంకర్ ను 9వ వార్డు నుంచి కాంగ్రెస్ సభ్యులుగా గెలుపొందిన రామలింగేశ్వర కామ్లే ప్రతిపాదించగా, 3వ వార్డు నుంచి అదే పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన నాగులు బలపరిచారు. బిఆర్ఎస్ పార్టీ వైస్ చైర్మన్ అభ్యర్థిగా 21 వార్డు నుంచి గెలుపొందిన పులిపాటి వెంకటేష్‌ను 20వ వార్డు సభ్యులు నరసింహులు ప్రతిపాదించగా, ఐదవ వార్డ్ సభ్యులు చిన్న సంటన్న బలపరిచారు. మొదట పులిపాటి వెంకటేశు కు చేతులెత్తే విధా నంలో ఓటు వేయాల్సిందిగా అదనపు కలెక్టర్ నర్సింగరావు కోరగా 11 మంది సభ్యులు అతనికి మద్దతు పలికారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచిన శంకర్‌కు 16మంది కాంగ్రెస్ సభ్యులతోపాటు, స్వతంత్ర అభ్యర్థు లుగా గెలుపొందిన ఇరువురు, ఎంఐఎం నుంచి గెలుపొందిన ఒకరు మొత్తం 19 మంది కౌన్సిల్ సభ్యులు, ఎక్స్అఫీషియో సభ్యులుగా చేతులెత్తే విధా నంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి చేతు లెత్తే విధానం ద్వారా ఓటు వేయడంతో మొత్తం కోరంకు కావలసిన 20 మంది మద్దతు ఉండడంతో శంకర్ ను వైస్ చైర్మన్ గా ఎన్నికైనట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు ప్రకటించారు. అనంతరం చైర్పర్సన్ గా ఎన్నికైన జయలక్ష్మితో, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన శంకర్ తో అదనపు కలెక్టర్ నర్సింగరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్‌సాగర్, ఇతర ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగ రావు

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**◆ ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ◆ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె చర్చించారు. జిల్లాలో మొత్తం 15 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి సంవత్సరం 4409 మంది, రెండవ సంవత్సరం 3783 మంది విద్యార్థులు కలిపి మొత్తం 8192 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమలు చేయాలని, కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలని చెప్పారు. కేంద్రాల్లో తాగునీరు, ఫర్నిచర్, లైటింగ్, ఫ్యాన్లు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం సిబ్బం దిని అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులకు రవాణా ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అధికారులు తగిన బస్సులు నడపాలని కోరారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్లకు అనుమతి ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.



పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్

# గెలిచామని గర్వపడం..అభివృద్ధిపై మరింత దృష్టి పెడతాం!

**◆ దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి**

**భూత్పూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తమ పార్టీ అభ్యర్థులు దేవరకద్ర నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నందుకు తాము గర్వపడమని, బాధ్యతతో మరింత అభివృద్ధిని సాధించేందుకు కృషిచేస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అన్నారు. సోమవారం రాత్రి భూత్పూర్ చౌరస్తాలో నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొని చౌరస్తాలో ఏర్పాటైన బహిరంగసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే రాజకీయాలు, పార్టీలని తాము మూడు మున్సిపాలిటీలో తమ పార్టీ అభ్యర్థులు గెలిచి అధికార పీఠాన్నిదక్కించుకున్నారని గర్వపడబోమని, మున్సిపాలిటీల ప్రజలు తమ పార్టీని గెలిపించి మరింత బాధ్యతలు తమపై ఉంచారనీ, తాము రాజకీయ విద్వేషాలు, కక్షలకు పోకుండా కేవలం అభివృద్ధిపైనే దృష్టిని పెడతామని, మున్సిపాలిటీలలో నెలకొన్న సమస్యలపై ఎన్నికల ముందు తమ పార్టీ అభ్యర్థులు పట్టణ ప్రజలకిచ్చిన వాగ్దానాలు, మాటల్ని నిలిపేందుకు కృషిచేయాలని ఎమ్మెల్యే జీఎంఆర్ మున్సిపాలిటీకి ఎంపికైన నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు ఎమ్మెల్యే జీఎంఆర్ సూచించారు. ర్యాలీలో భూత్పూర్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ ముడావత్ బాలకోటి, వైస్ చైర్మన్ లిక్కి సూర్యకళతోపాటు పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డిలతో పాటు నూతన కౌన్సిలర్లు ముడావత్ మాధురి (ఒకటోవార్డు), నిమ్మల అన్నపూర్ణ(రెండోవార్డు), పాల్త్యావత్ లాల్య (మూడోవార్డు), కెంద్యాల పద్మ(ఐదోవార్డు), వి చంద్రకళ(తొమ్మిదోవార్డు)లతో పాటు నాయకులు హరియా నాయక్, రేకులపాటి భూపతిరెడ్డి, కెంద్యాల మశ్చందర్, బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, గడ్డం యాదయ్య, మొల్గర నర్సింహులు, మందడి నర్సింహ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, కోరె పవన్, పులగుర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**వనపర్తి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ జాతిపిత 72వ ముందస్తు జన్మదిన వేడుకలు పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, కౌన్సిలర్స్ శ్రీకర్ గౌడ్, మురళీ సాగర్, అయేషా సిద్ధిఖీ మాట్లాడుతూ 14ఏండ్ల ప్రజాస్వామ్య ఉద్యమం సాగించి 10ఏండ్ల సుపరిపాలన సాగించిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌అని కొనియాడారు. దేశచరిత్రలో సంక్షేమ పథకాలు రైతు బంధు, ఆసరా పింఛన్లు, కెసిఆర్ కిట్టు, కంటి వెలుగు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, బతుకమ్మ పండుగ చీరలు, దళిత బంధు దేశ రాజకీయాలలో సంచలన సృష్టించాయని అన్నారు. కె.సి.ఆర్ కు ముందు ,కెసిఆర్ తర్వాత అన్న విధంగా అభివృద్ధి సాగిందని కోటి ఎకరాలకు సాగు నీళ్ల అందించి రైతు భాందవుడుగా పేరుతెచ్చుకున్నారని జిల్లాలు ఏర్పాటు చేసి ప్రజల పరిపాల సౌలభ్యం కల్పించారనిఅందుకే ప్రజలు మళ్ళీ కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాత్రు నాయక్, గులాం ఖాదర్‌ఖాన్, నాగన్నయాదవ్, హేమంత్ ముదిరాజ్, సునీల్ వాల్మీకి, నీలస్వామి, జోహెబ్ హుస్సేన్, నందిమల్ల రమేష్, వెంకట్ సాగర్, బొబ్బిలి ప్రేమ్ కుమార్ గౌస్, గంధం విజయ్, హరీఫ్, ఫజల్, చిట్యాల రాము, గాలి గల్ల క్రాంతి కుమార్, స్టార్ రహీమ్, ఇమ్రాన్, ముని కుమార్, శిరీవాటి శంకర్, మెకానిక్ శ్రీనివాసులు, ఉందేకోటి శివ, పోతులపల్లి రాజు, చిలుక సత్యం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## కంప చెట్లు తొలగింపు

**చిన్నంబావి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో గ్రామ అభివృద్దే ధ్యేయంగా గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ప్రజలతో నిత్యం వాహనాలు ప్రయాణిస్తున్న రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను స్థానిక సింగల్ విండోకార్యాలయం నుండి లక్ష్మీపల్లి జంక్షన్‌రోడ్డు వరకు జెసిబి సహాయంతో కంప చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, ఉపసర్పంచ్ అగ్గన్నగారి సుదర్శన్ రెడ్డి, బంకుమిది చక్రధర్ రెడ్డి, కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తగరం రవివర్మ, పసుల భారత్ పాల్గొన్నారు.

## బి ఫార్మసీ ఫలితాలు విడుదల

**మొదటి పేజీ తరువాయి భాగం..**
ఎంఫార్మసీ, బిఫార్మసీ పరీక్ష ఫలితాలనువిడుదల చేశారు. ఎంఫార్మసీ 3సెమ్ రెగ్యులర్, ఎంఫార్మసీ2,4 సెమ్ బ్యాక్‌లాగ్, ఉత్తీర్ణత శాతం 70.59 ఉత్తీర్ణులయ్యారు బి.ఫార్మసీ ఐదు, ఏడోసెమ్ రెగ్యులర్ ఫలితాలు ఐదు సెమిస్టరు 64.53శాతం, 6వ సెమ్ 59.26% ఉత్తీర్ణులయ్యారు బి.ఫార్మసీ 4,6, 8వ సెమ్ బ్యాక్‌లాగ్‌ల పరీక్షలు 4వ సెమ్ 50.00% ఉత్తీర్ణులయ్యారు. 6వ సెమ్ 44.44% ఉత్తీర్ణులయ్యారు. 8వ సెమ్ 29.41% ఉత్తీర్ణ లయ్యారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా.కె. ప్రవీణ, ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డా. సిహెచ్ రవికాంత్, ఎగ్జామి నేషన్ కోఆర్డినేటర్స్ డా.ఎఈశ్వర్ కుమార్, డా.బి.సురేష్ పాల్గొన్నారు.

## కరెంట్ సమస్యకు చెక్

**జడ్చర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలోని 11వ వార్డులో గత కొన్ని రోజులుగా విద్యుత్తు అంతరాయం ఏర్పడుతున్నందున విషయాన్ని కాలనీవాసులు కౌన్సిలర్ బి.జ్యోతి కృష్ణారెడ్డికి తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన కౌన్సిలర్ జ్యోతి విద్యుత్ అధికారులకు సమస్యను తెలిపి వెంటనే పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. 100 కేవీ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ను బిగింప చేశారు. ఇక మీదట కాలనీవాసులకు విద్యుత్ సమస్య రాదని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కౌన్సిలర్ కోరారు.

## బాధితులకు ఆర్థిక చేయూత

**అగ్నిప్రమాద బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి**

**వనపర్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శ్రీనివాసపూర్ 8వ వార్డుకు చెందిన గుజ్జుల మనోద ఇల్లు రాత్రి అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో రూ.13లక్షల భారీ నష్టం జరిగింది. కూలీ పనులు చేసుకుని బ్రతికే వారికి ఆధారం లేకుండా పోయింది. అగ్నిప్రమాద సంఘటన గూర్చి స్థానిక నాయకులు దేవర్ల నరసింహ, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ప్రమాద స్థలిని నిరంజన్ రెడ్డి సందర్శించి బాధితులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి తక్షణ సహాయంగా రూ.20 వేలను అందించారు. ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందేటట్లుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్, డి.కురుమయ్య, ఎర్ర శ్రీను, దేవర్ల నరసింహ, గులాం ఖాదర్, ధర్మ నాయక్, నీల సామి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, పెద్ద ముక్కల రవి, మందా రాము, పోతుపల్లి రాజు, బాబు నాయక్, సేవ్యా నాయక్, బాలకృష్టి, అనుపటి రాము, సిరిగిరి మన్యం, రామకృష్ణ, భరత్, ఎల్లస్వామి, శరత్, బాలు, విభూది చంద్రయ్య, అశ్వ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మనోళ్లే విజేతలు

**◆ హోరాహోరీగా అండర్ -17**
**◆ ఫైనల్స్‌లో ఖమ్మం జట్టు పై మహబూబ్‌నగర్ జట్టు గెలుపు**

**జడ్చర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) అండర్ 17 బాలుర క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మహబూబ్‌నగర్ జిల్లా జట్టు నిలిచింది. ఖమ్మం జట్టుతో జరిగిన హోరాహోరీ పోరులో నాలుగు పరుగుల తేడాతో గెలిచి ట్రోఫీ కైవసం చేసుకుంది. గత మూడు రోజులుగాజడ్చర్ల పట్టణంలోని మినీ స్టేడియం స్వామి నారాయణ గురుకుల్ ఇంటర్నేషనల్ పాఠశాల జడ్పిహెచ్ఎస్ బాదేపల్లి పాఠశాల గ్రౌండ్‌లో ఈ క్రీడా పోటీలను నిర్వహించారు. గత మూడు రోజులుగా ఉత్సాహంగా జరిగిన క్రికెట్ పోటీల్లో సోమవారం సెమీఫైనల్స్ ఫైనల్స్ నిర్వహించగా ఫైనల్ మ్యాచ్ జడ్చర్ల మినీ స్టేడియంలో మహబూబ్‌నగర్ ఖమ్మంజట్ల మధ్యజరిగింది. ఫస్ట్ ఇన్నింగ్స్ మహబూబ్‌నగర్ 110/5 15 ఓవర్లు బ్యాటింగ్: రామ్‌చారి 31 రన్స్ 35 బాల్స్, కేతాన్ 30రన్స్ 20 బాల్స్ బౌలింగ్ : నాయక్ 2 వికెట్స్ 2వ ఇన్నింగ్స్ ఖమ్మం 107/5 15 ఓవర్లు బ్యాటింగ్ మాన్విత్ 30 రన్స్ 21బాల్స్ సులేమాన్ 29 రన్స్24 బాల్స్, బౌలింగ్ : వరుణ్ 2 వికెట్స్ లభించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎంఎంఓ దూకుడు శ్రీనివాసులు, బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి, ఎంఈఓ మంజులదేవి, కౌన్సిలర్ సతీష్ కుమార్‌తో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. నాయకులు కాల్వ రామ్ రెడ్డి, ఎస్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ శారదాబాయి, పిడి రాములు, పిడి మోయిన్‌తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ఎల్ఓసి మంజూరు

**చిన్నంబావి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన బిజినేముల వడ్డే తిరుపతయ్యకి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతునిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స కోసం మంత్రి జూపల్లి కృష్ణారావును గ్రామ మాజీ సర్పంచ్ జంగ బిచుపల్లి యాదవ్, ప్రస్తుత సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న లు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి జూపల్లి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 2 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్, సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న తదితరులు ఉన్నారు. తక్షణమే స్పందించి ఎల్ఓసి మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డికి, మంత్రి కృష్ణారావుకి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**భూత్పూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మహాశివరాత్రిని పురస్కరించుకుని సోమవారం భూత్పూర్‌లో వెలసిన ఎనిమది వందల చరిత్ర ఉన్న శ్రీరామలింగేశ్వరాలయంలో కొలువుధీరిన మల్లిఖార్జున-భ్రమరాంబిక వివాహం నిర్వహకులు కన్నుల పండువగా, కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేల సంఖ్యలో భక్తులు రామలింగేశ్వరాలయానికి తరలివచ్చి పార్వతీపరమేశ్వరులకల్యాణాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో నాల్గోవార్డు నూతన కౌన్సిలర్ గడ్డం ప్రేమ్‌కుమార్‌తో పాటు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, సత్తూర్ అశోక్‌గౌడ్, టి మురళిధర్‌గౌడ్, సత్తూర్ నారాయణగౌడ్, ముక్త శ్రీశైలం, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, గొడుగు వెంకటరాజు, మాల విఠల్‌దాస్ వెంకటేష్‌లతో పాటు పలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**దేవరకద్ర, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో సోమవారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మేళా తాళాలు వేదమంత్రాలు వద్ద వేద పండితులు గోపన్ పల్లిమఠం సుగయ్య స్వామి, రాచాల చంద్ర శేఖర్ స్వామి, కళ్యాణం జరిపించారు. కళ్యాణంలో మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు దంపతులు, ఆలయ చైర్మన్ కెంచె చంద్రయ్య దంపతులు కూర్చున్నారు. అన్నదాన కార్యక్రమం మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు నిర్వహించారు.

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సాయంత్రం నగరేశ్వర స్వామికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కర, బెల్లంతో సామూహికఅభిషేకం, బిల్వ పత్రిచే నగరేశ్వర స్వామికి సామూహిక బిల్వపత్రి అభిషేకం చేశారు. అనంతరం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలోభాగంగా శివ పార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి దేవాలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్త, బోరిశెట్టి భాస్కర్, కట్ట సురేష్, వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి హరి కృష్ణ, కోశాధికారి తాళంపల్లి పవన్, వనిత క్లబ్ అధ్యక్షులు కల్వాల్ ప్రసన్న, కార్యదర్శి కౌకుంట్ల నందిని, కోశాధికారి తాళంపల్లి కావ్య, ఆర్యవైశ్య సంఘము, మహిళ సంఘము, యువజనసంఘము సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



జడ్చర్ల: సంత్ సేవాలాల్ మహారాజ్ శోభయాత్ర నిర్వాహిస్తున్న దృశ్యం